

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | బుధవారం 15 నవంబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి.. ప్రజల బతుకులు మారాలి

- ఆరు గ్యారంటీలు ఇవ్వడం పక్కా
- భారీ మెజార్టీతో భూపతిరెడ్డిని గెలిపించాలి
- ఉద్యమకారుడు కోదండరాం పిలుపు

6లో...



రాబందు కాంగ్రెస్ కావాలా..? రైతుబంధు కేసీఆర్ కావాలా..?

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- జక్రాన్‌పల్లి మండలంలో ప్రచారం

5లో...



ఓటర్లు.. ఆలోచించండి

'కేసీఆర్‌కు ఓటు.. నిరుద్యోగులకు చేటు' అంటూ ర్యాలీ

నవతెలంగాణ-రామారెడ్డి

ఓటర్లరా.. నిరుద్యోగుల కోసం ఆలోచించండి అంటూ నిరుద్యోగులు మండలంలోని మద్దికుంటతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో విద్యార్థుల కోసం ఎన్నో వాగ్దానాలు చేసి, మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి మళ్ళీ ఓటేద్దామా? ఆలోచించి ఓటు వేసి నిరుద్యోగులను కాపాడండి అంటూ ఓటర్లను వేడుకున్నారు. కేజీ టు పీజీ అని చెప్పి బడులను మూసేసిన మహా మేధావి అని ఎద్దేవా చేశారు. గత పది సంవత్సరాల నుండి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయలేదని, ఇంటర్ ఫలితాల్లో వైఫల్యం, విద్యార్థుల ఆత్మహత్యలు, బంగారు తెలంగాణ అని చెప్పి, విద్యార్థులను బిచ్చం ఎత్తుకునేలా తీసుకొచ్చిన అపార చాణక్యుడని, గ్రూప్-1, గ్రూప్-2 రద్దుకు గురై.. గిన్నిస్ రికార్డ్ కోసం బయలుదేరిన ఉత్తమ పోటీదారుడని అన్నారు.



నిరుద్యోగుల గోస ర్యాలీలో పాల్గొన్న నిరుద్యోగులు

ఇంటికో ఉద్యోగమని ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఐదు సంవత్సరాలు గడుస్తున్నా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, డీఎస్సీ పోస్టులు భర్తీ చేయకపోవడం, పరీక్ష ఫీజు పెంచడం విద్యార్థులకు చేసిన మోసమేనని అన్నారు. ఓటర్లారా గమనించి నిరుద్యోగుల పట్ల ఆలోచించి ఓట్లు వేయాలని సూచించారు.



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న సీపీకల్మేశ్వర్

నేడు బోధన్‌కు సీఎం రాక

- సభాస్థలిని పరిశీలించిన సీపీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ సమీపంలో నర్సాపూర్ హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలిని మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ పరిశీలించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నారు. దాంతో సీపీ కల్మేశ్వర్ వాహనాల పార్కింగ్, స్టేజ్ ఏర్పాటు, ఇతర ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట ఏసీపీ కిరణ్ కుమార్, స్థానిక పోలీసులున్నారు.



స్పీకర్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

స్పీకర్ వాహనం తనిఖీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడ నుంచి వర్ని మండలంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న తరుణంలో నసురుల్లాబాద్ మండలం గండి వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ తనిఖీ శిబిరం వద్ద స్పీకర్ వాహనాన్ని పోలీస్ సిబ్బంది ఆపి తనిఖీ చేశారు. స్వయంగా స్పీకర్ పోచారం తన వాహనాన్ని పోలీసులకు చూపించారు. తన వెంట వస్తున్న ఇతర వాహనాలను కూడా పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. పూర్తిస్థాయిలో సహకరించినందుకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని పోలీసులు అభినందించారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగియడంతో పాటు బుధవారం ఉపసంహరణ అనంతరం బరిలో నిలబడే అభ్యర్థులకు అనుగుణంగా పొరుగు జిల్లాల నుండి ఈ.వి.ఎం, వి.వి.ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో కలిసి పోలీసు కార్యాలయం సమీపంలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన వెంటనే అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తూ బ్యాలట్ పేపర్ ముద్రణ చేపట్టాలన్నారు. ఓటరు జాబితా సిద్ధంగా ఉంచుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీతో పాటు ప్రతి ఇంటికి ఓటర్ గైడ్ పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఫారం-12డి ద్వారా ఇంటివద్దే ఓటింగ్ వేయుటకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి పోస్టల్ బ్యాలెట్‌ను రెండు రోజులల్లో తీసుకునేలా రూట్‌మ్యాప్‌తో బృందాలను



అధికారులకు సూచనలు చేస్తున్న ఎన్నికల అధికారి

సిద్ధం చేసుకొని, రాజకీయ పార్టీల ఏజెంట్లకు సమాచారమందించాలన్నారు. నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తున్న 23 ఆదర్శ పోలింగ్ స్టేషన్లతో పాటు, ప్రతి నియోజకవర్గంలో 5 మహిళా పోలింగ్ స్టేషన్లు, దివ్యాంగుల కోసం, యువత కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక్కో పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, వాటిని అన్ని హంగులతో ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలని అన్నారు.

మిగతా 2లో...

వలకు చిక్కిన కొండచిలువ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామంలో జాలర్ల వలకు కొండచిలువ చిక్కుకుంది. మంగళవారం ఉదయం గ్రామంలోని పాత చెరువులో మత్స్యకారులు చేపల కోసం కండ్రిలు వేయగా అందులో సుమారు 40కిలోల కొండ చిలువ చిక్కుకుంది. వలలో చిక్కుకున్న చేపలను తీసేందుకు జాలర్లు కండ్రిలను బయటకు తీయగా.. అందులో కొండచిలువ ఉన్నట్లు జాలర్లు తెలిపారు. కాగా వేటకు వెళ్లే బోయులు జాగ్రత్తగా వుండాలని ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్ కోరారు.



నరేంద్ర మోడీకి పేదల మీద ప్రేమ లేదు



ప్రచారంలో మాట్లాడుతున్న గంప గోవర్ధన్

నవతెలంగాణ-రామారెడ్డి

నరేంద్ర మోడీకి పేదల మీద ప్రేమ లేదని, సిలిండర్‌ను రూ.400 నుంచి రూ.1100 చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ విమర్శించారు. మంగళవారం మండలంలోని మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మద్దికుంట ఆలయ కమిటీ చైర్మన్ గోజరి లచ్చిరెడ్డి, ఆలయ అభివృద్ధి కోసం గంప గోవర్ధన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మద్దికుంటతో పాటు రెడ్డిపేట్, జగదాంబ తండా, స్కూల్ తాండ, బట్టు తాండ, అన్నారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర మార్క్‌ఫేడ్ చైర్మన్ గంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, స్థానిక ఎంపీపీ దశరథ్ రెడ్డి, మాచారెడ్డి ఎంపీపీ నరసింగరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామ్‌రెడ్డి, ఎంపీటీసీల పూర్ణ అధ్యక్షులు రాజాగౌడ్, మామిళ్ళ అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గంగా హారతి స్థల పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం పుష్కర ఘట్ల వద్ద గంగాహారతి స్థలాన్ని ఉత్సవ కమిటీ అధ్యక్షులు రచ్చ తిరుపతి మంగళవారం పరిశీలించారు. నేటి నుంచి డిసెంబర్ 12 వరకు ప్రతి సోమవారం గంగా హారతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాన ఘాట్ల వద్ద చెత్త చెదారాన్ని తొలగించి పరిసరాల పరిశుభ్రత కోసం స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో పుష్కర ఘాట్ చైర్మన్ గంగరాజు, ఉప సర్పంచ్ దేవుళ్ళ యోగేష్, స్థానిక నాయకులు గంగాసింగ్, గంగాధర్, నాగేష్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-సదాశివపగర్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఎల్లారెడ్డి నియో జక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీర చందర్‌రావు, గుండెల్లి సాయవ్వ, మున్నూరు నందం, సొసైటీ మాజీ డైరెక్టర్ పెద్ద బీరభాస్కర్‌రావు, బి.ఆర్.ఎస్ సీనియర్ నేతలు గుండెల్లి మహిపాల్, కమ్మరి సత్తయ్య, యోగేష్, మున్నూరు గోపి, పోతుగంటి ప్రకాష్, చాకలి చిన్నసాయిలు, ఎడ్ల లింగం, కొలిప్యాక సంజీవులు, చిన్న బీర బుజంగరావు, సుమన్, అశోక్, శ్రీకాంత్, పెద్ద బీర శ్యామ్‌రావు, గౌండ్ల రమేష్‌గౌడ్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

రాబోయే ఎన్నికలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ లలిత్ నారాయణ సింగ్ బుధవారం పరిశీలించారు. మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట రెంజల్ ఎస్సై ఉదయ్ కుమార్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

'నేను తప్పక ఓటేస్తాను' అనే సెల్ఫ్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ రోజు వాలంటీర్లను సేవలు ఉపయోగించాలని అన్నారు. అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును అకౌంటింగ్ చేయడంలో ఎన్నికల సంఘం నిశితంగా పరిశీలిస్తున్నదని, సువిధ ద్వారా వచ్చే వాటికి అనుమతులు మంజూరు చేస్తూ ప్రవర్తనా నియమావళిని ఉల్లంగిస్తూ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తున్న వాహనాలు తిరుగుతున్నా, లౌడ్ స్పీకర్లు ఉపయోగిస్తున్నా, డబ్బు, మద్యం, కానుకలు పంపిణీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో అనుమతి లేకుండా ప్రకటనలు వస్తున్నా నోటీసులు ఇచ్చి ఖర్చును బుక్ చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మనుచౌదరి, చంద్రమోహన్, రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, మన్నే ప్రభాకర్, ఎన్నికల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసిపేట(జేసీ)లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పోనపల్లి బాలచంద్రం మాట్లాడుతూ.. ప్రభుత్వం బాలల సంక్షేమానికై చేపడుతున్న పథకాలను, బాలల హక్కులను వివరించారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్‌రెడ్డి, రాచప్పా, జావీద్, శ్రీనివాస్, వెంకట్, పద్మాజ్యోతి, సుగాత్రి, శ్యామల, శిరీష, మైత్రేయి, షాకీరా బేగం, ఫర్జానాభాను, పుష్పలత, ప్రమీత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో..

పట్టణంలోని రాకాసిపేట్‌లో గల కర్ణం కుంట అంగన్వాడి సెంటర్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ జానకి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు బిస్కెట్లను పంపిణీ చేశారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధికా, అంగన్వాడీ టీచర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించారు. నెహ్రు విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ.. భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రుకు బాలలు అంటే ఎంతో ప్రేమ అని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, యూత్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని దూపల్లి పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు, పిఆర్టియు మండల అధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, పరమేశ్వర్, రాధా, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : బాలల దినోత్సవం సందర్భంగా డోంగ్లి మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు స్పిక్ అండ్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 20 నోట్‌బుక్స్, బ్యాగ్స్, పరీక్ష ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్ కంపెనీ సిబ్బంది ఎంఓఐ.అరుణ్, ఎండిఓ సాయిగౌతం, జేఎండీఓ సందీప్, హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు సునీల్, శ్రీరామ్, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్ పాఠశాలలో బాలల దినోత్సవం

సదాశివనగర్ : మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్లో చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భానుమతి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



సదాశివనగర్ : డ్యాన్సులతో అలరిస్తున్న విద్యార్థులు

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-వర్ని

వర్ని మండలంలోని ఎస్.ఎన్.పురం, వర్ని నేమాని నాగమణి వీర్రాజు, కుంకుమ దత్తు దంపతులు, ఎస్.ఎన్.పురం గ్రామ యువకులు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి సతీమణి మంజుల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో మంగళవారం చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు బాణోత్ రమేష్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, సొసైటీ డైరెక్టర్ గంగప్ప, వర్ని టౌన్ మాజీ అధ్యక్షులు బారి, మండల కార్యదర్శి భీమశంకర్, జాకోరా మైనార్టీ గ్రామ అధ్యక్షులు బషీర్, మనవర్తి శ్రీనివాస్, అజయ్, చక్రధర్, దామినేని నాగేశ్వరరావు, ఏలేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

పోచారం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించండి

- డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మా నాన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి కోరారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ఇంటింటికి వెళ్తూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఏర్వల కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు లింగమేశ్వర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న భాస్కర్ రెడ్డి

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మెండోర

ప్రతీ ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సావెల్ గ్రామంలో సిపి ఆదేశాల మేరకు పోలీసు కళా బృందం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు కళా బృందం నాటిక ప్రదర్శన ద్వారా ప్రతి ఒక్క ఓటరుకి అర్థమయ్యేలా ఓటు హక్కు విలువను వివరించారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని ఓటు విలువను కాపాడుకోవాలని సూచించారు. ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..

ఎన్నికల్లో డబ్బు , మద్యం , ఇతర ప్రలోభాలకు దూరంగా ఉండాలని సూచించారు. నీతి, నిజాయితీతో నిర్భయంగా ఓటెయ్యాలని తెలిపారు. ఎటువంటి గొడవలకు దారి తీయకుండా శాంతియుతంగా ఎన్నికలు సాగేలా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ కార్యకర్తల పూజలు

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల బాలరాజు ఆసుపత్రి నుంచి ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్నందుకు వర్ని మండల కిసాన్ కేత్ అధ్యక్షులు శనిగరం కిషన్ నెమ్లి గ్రామంలోని సాయిబాబా మందిరంలో 21 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మళ్ళీ కాసుల బాలరాజు కార్యకర్తలకు అండగా ఉంటారని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ధైర్యంగా ఉండాలని తెలిపారు.

ఇద్దరికి నియామకపత్రాలు అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి



మండలంలోని పోచారం గ్రామానికి చెందిన పోశెట్టిని ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులుగా, అలాగే అదే గ్రామానికి చెందిన భాజన్నోళ్ల అనిల్‌ను కాంగ్రెస్ పార్టీ యూత్ గ్రామ అధ్యకుడిగా నియమిస్తూ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరడి రవికుమార్, కట్ట లక్ష్మన్, బజానోళ్ల నవీన్, తాడేం ప్రదీప్, బెజ్జంకి కొమరయ్య, దండెం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

● రాష్ట్ర ఎన్నికల జాయింట్ సీఈఓ సర్ఫరాజ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంయుక్త సీ.ఈ.ఓ సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ అంశాలలో భాగంగా మంగళవారం ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహించి వెబ్ క్యాస్టింగ్, ఓటర్లకు స్లిప్పుల పంపిణీ తదితర వాటిపై సూచనలు చేశారు. వెబ్ క్యాస్టింగ్ కోసం సరిపడా సిబ్బందిని నియమిస్తూ, ఇంజినీరింగ్ కళాశాలలు, ఐ.టి.ఐ తదితర సంస్థలకు చెందిన విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు.



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కు సరిపడా వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితాను అందించి వారి నుండి అక్‌నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు కొన్నిరోజుల ముందే ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉందనే వివరాలను తెలిపే ఓటరు స్లిప్స్ పంపిణీ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల మార్పు జరిగిన ప్రదేశాల్లో ప్రతి ఓటరుకు వారి ఓటు వివరాలతో కూడిన చీటీలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జూమ్ మీటింగ్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల వ్యక్తులపై 25 కేసులు నమోదు

● నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో నిబంధనలకు వ్యతిరేకంగా వివిధ రాజకీయ పార్టీలవారు వ్యక్తులపై అక్టోబర్ 9నుండి ఈనెల 14వరకు ఎన్నికల కేసులు 25 నమోదు చేసినట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మంగళవారం ప్రకటనలో వెల్లడించారు.

మతాలను రెచ్చగొట్టే విధంగా ఉపాన్యాసం, ప్రార్ధన స్థలాలకు సంబంధించిన ప్రదేశాలను ఉపయోగించి ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. పార్టీ పేరుతో సర్వేలు నిర్వహించి తమ పార్టీ వారికి ఓటు వేయాలని తెలిపిన వారిపై, డబ్బులు పంపిణి చేస్తున్నవారిపై, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న వారిపై, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కల్గించే వారిపై ఇప్పటి వరకు కేసులు నమోదు చేసినట్టు వివరించారు.

నవిపేట (మం) రాంపూర్ చౌరస్తాలో ఒక రాజకీయ పార్టీ కార్యవర్గ సభ్యుడు, 8 మంది అనుచరులు ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడినందులకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. సర్వేలు నిర్వహించినందుకు బోధన్ టౌన్, బోధన్ రూరల్, నిజామాబాద్ టౌన్, ఆర్మూర్లో రాజకీయ పార్టీ అనుమతి లేకుండా ప్రయివేటు ఏజన్సీల ద్వారా సర్వే నిర్వహిస్తున్నప్పుడు ప్రజలు వీటిపై అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన సందర్భంలో 26 మందిపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. బోధన్ టౌన్‌లో రాజకీయ పార్టీకి సంబంధించిన అభ్యర్థి శుక్రవారం జుమ్మ ప్రార్ధన సమయంలో మజీదులో ప్రచారం నిర్వహించినందుకు కేసు నమోదు అయినట్టు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని అలూర్ గ్రామ పంచాయితీ వద్ద రాత్రి సమయంలో వాహనం తనిఖీచేస్తుండగా విధులకు ఆటంకం కలిగించినందుకు ఎడపల్లి మండలం అశోక్ పార్కు, నెహ్రూ నగర్లో ఒక రాజకీయ పార్టీకి చెందిన వారు అనమతి లేకుండా సమావేశం నిర్వహించడంతో పాటు డబ్బులు పంపిణి చేయడం వల్ల కేసు నమోదు చేశామని తెలిపారు. ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద ఒక రాజకీయ పార్టీకి చెందిన కారు హైదరాబాద్ నుండి నిర్మల్ వైపు వస్తున్నప్పుడు తనిఖీలు చేయగా అందులో మతదారులకు ప్రభావితం చేయడం కోసం పార్టీ పేరుతో ప్రింట్ అయిన బొట్టుడబ్బలు ఉన్నందున కేసు నమోదు చేయడం జరిగిందని క్లుప్తంగా వివరించారు.

అభివృద్ధి పనులే భారీ మెజారిటీతో గెలిపిస్తాయి

● బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్

రూరల్ నియోజకవర్గంలోని మోపాల్ మండలం బోర్గం(పి)గ్రామంలోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎంఎల్‌ఏ బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులు మంగళవారం వేద పండితులతో యజ్ఞ హెూమం, ఆధ్యాత్మిక పూజ కార్యక్రమలు చేశారు. అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఈనెల 30న జరగ బోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ మెజారిటీతో గెలిచి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని అన్నారు. రాష్టంలో కేసీఆర్ అనేక పథకాలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసారని, 24 గంటలు కరెంటు, రైతు బంధు, కల్యాణలక్ష్మి, మైనార్టీ బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మి, దళిత బంధు, ఆరోగ్య శ్రీ, సీఎం సహాయనిధి, రైతులకు రుణమాఫీ వంటి పథకాలతో రాష్టాన్ని బంగారు తెలంగాణగా మార్చారని అయన అన్నారు. రూరల్ నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి పనులు భారీ మెజారిటీతో గెలిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటీసీ, జిల్లా ఒలింపిక్ సంఘ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్, మాజీ ఎంఎల్సి విజి గౌడ్, నుడా ఒలింపిక్ చైర్మన్ ఈగ సంజీవరెడ్డి,నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.



హోమం చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

లిల్లీపుట్ పాఠశాలలో మెఘా ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ రుచికరమైన వంటకాలను టిఫిన్స్ స్నాక్స్ స్వీట్ పదార్థాలు వంటి పోషకాహార పదార్థాలను తీసుకొని వచ్చారు. విద్యార్థులందరూ మాస్టర్ షెఫ్ వేశాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చిలుక శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహార నియమాన్ని పాటించాలని, పోషక విలువలు మాంసకృతులు పిండి పదార్థాలు వంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. అమ్మ చేతి వంటకం చాలా రుచికరమైనదని, జంక్ ఫుడ్‌ను తీసుకోవద్దని తెలిపారు. ఇంట్లో చేసిన వంటకాలు ఆరోగ్యానికి ఎంతో మంచివని పేర్కొన్నారు. డాక్టర్ చిలుక శ్రీనివాస్ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల్లోని ప్రజలు వివిధ రకాల ఆహార పదార్థాల నియమాలను పాటిస్తారని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంత వాసుల ఆహార పదార్థాలను చక్కగా వివరించారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న విద్యార్థులు

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారతరత్న దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయనతోపాటు పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ మేయర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చినప్పుడు దేశంలో ప్రజలకు తినడానికి తిండి లేని సమయంలో జవహర్లాల్ నెహ్రూ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుండే విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు.

దేశం ఈనాడు ప్రపంచ దేశాల సరసన నిలుస్తూ, ప్రపంచ దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేసే విధంగా ఎదిగింది అంటే అది కేవలం జవహర్లాల్ నెహ్రూ దీర్ఘ కాలికా సంస్కరణ వల్లనే సాధ్యమైందని ఆయన అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కానీ ఉద్యమం తర్వాత గాని జవహర్లాల్ నెహ్రూ పాత్ర ఎంతో కీలకమైందని ఆయన అన్నారు. కానీ ఇప్పుడున్న మతతత్వ పార్టీలు దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని, జవహర్లాల్ నెహ్రూ గారి దేశ అభివృద్ధి కోసం తీసుకువచ్చిన సంస్థలను ఇప్పుడు ఉన్న బిజెపి ప్రభుత్వం అమ్మేస్తుందని ఆయన మండిపడ్డారు.

యువకులు అందరూ నెహ్రూ ఆశయాలను ఆలోచనలను తీసుకొని దేశాభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సి ఆకుల లలిత, వేణు రాజ్, రాజ నరేందర్ గౌడ్, సంతోష్, గడుగు రోహిత్, ఈసా, ఈజాజ్, చంద్రకళ, రేవతి, ఉష, విజయలక్ష్మి, మలైకా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఐదురోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని ఓ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించాలని ఒకటో టౌణా సిఐ విజయ్ బాబు కోరారు. ఈమేరకు మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దేవి టాకీస్ చౌరస్తా వద్దగల సార్వజనిక్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు అన్నారు. కార్యక్రమంలో ఇందూరు యువత ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గం నలుమూలల అన్ని గ్రామాల నుండి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. పలు కుల సంఘాలు, యువజన సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. మంగళవారం బడా భీంగల్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది సభ్యులతో కూడిన ఛాలెంజ్ యూత్ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ముక్త కంఠంతో నినదించారు. తీర్మాన పత్రాలు మంగళవారం వేల్పూర్ లోని మంత్రి స్వగృహంలో ప్రశాంత్ రెడ్డికి అందజేశారు. తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మంత్రి హర్షం వెలిబుచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కారుగుర్తుకు ఓటేసి బిగాలను గెలిపించాలి

● బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల 43వ డివిజన్‌లోని హమాల్ వాడి, సుభాష్ నగర్, పాముల బస్తీలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. కారుగుర్తుకి ఓటువేసి బీఆర్ఎస్ పార్టీ బిగాల గణేష్ గుప్తను గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం,విశాలిని రెడ్డి,ఎర్రం గంగధర్, బొబ్బిలి మురళి, ఆర్ ఎల్ నర్సింహ,కొండపాక రాజేష్, పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బిగాల మహేష్

నలంద పాఠశాలలో ఐఐటి మెగా ఒలంపియాడ్ పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి నలంద హైస్కూల్లో మంగళవారం మూడవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు గ్లోబల్ ఒలింపియాడ్. ఆరవ తరగతి నుండి ఫ్యాక్ట్ ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే మ్యాథ్స్, సైన్స్, రీజనింగ్ అంశాలలో శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. ఈ ఒలంపియాడ్ పరీక్షల ఫలితంగా భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడంలో ఈ అంశాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ ఆధునిక విద్యా విధానం పోటీతో కూడుకున్నదని ఈ పోటీ ప్రపంచంలో నలంద విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలని ఉద్దేశంతో విద్యార్థులకు మూడవ తరగతి నుండే ఐఐటీలో శిక్షణనిస్తూ మ్యాథ్స్,సైన్స్ రీజనింగ్ వంటి అంశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠశాల స్థాయి పరీక్షలే కాక రాష్ట్రస్థాయిలో కూడా పరీక్షలు రాసేలా శిక్షణ అందిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్, గ్లోబల్ ఒలింపియాడ్ ఇంచార్జీలు వాసవీ మేడమ్, అక్షయ్ సర్, శిరీషా ,ఫాక్ట్ ఒలింపియాడ్ ఇంచార్జీలు హన్మండ్లు , అశోక్ సందీప్ , ప్రవీణ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూపతిరెడ్డి సమక్షంలో

300 మంది గంగ పుత్రులు చేరిక

నవతెలంగాణ-మోపాల్

రూరల్ నియోజకవర్గానికి చెందిన దాదాపు 300 మంది గంగపుత్రులు సంఘం అధ్యక్షుడు బోర్గం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపతి రెడ్డి సమక్షంలో మంగళవారం వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం భూపతిరెడ్డి గెలుపు కొరకే మేం పని చేస్తామని కచ్చితంగా రూరల్ నియోజకవర్గంలో గంగపుత్రులందరం కలిసి భూపతిరెడ్డికి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో చాలా నష్టపోయామని, ఈసారి రూరల్ నియోజకవర్గంలో భూపతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి శాయశక్తుల కష్టపడి పని చేస్తామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గంగపుత్రుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని నమ్మి మోసపోయామని, ఇప్పటివరకు మమ్మల్ని ఆదుకోలేదని, మొత్తం కబ్జాలకే పరిమితమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



భూపతిరెడ్డి సమక్షంలో పలువురు చేరిక

చాయ్, బట్టలు ఇస్త్రీ చేస్తూ షబ్బీర్ అలీ ప్రచారం

నవతెలంగాణ-కంఠేశ్వర్

అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ నిజామాబాద్ పట్టణంలోని చంద్రశేఖర్ కాలనీలో మంగళవారం వాడవాడ తిరుగుతూ విన్నూత రీతిలో చాయ్ చేస్తూ, బట్టలు ఇస్త్రీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర పరిస్థితి మారలేదన్నారు. రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్ల అవుతున్నా యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ పట్టణంలో అభివృద్ధి కంటే పది రెట్లు ఎక్కువ అవినీతి జరుగుతుందన్నారు. వాడవాడలో తిరుగుతూ ప్రజల సమస్యలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందని న్నారు.

సమస్యలన్నీ తీరాలంటే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఓటర్లను కలుస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని షబ్బీర్ అలీ కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి వివరించారు.

అర్హులందరికి ఫించన్ రావడం లేదని, లబ్ధిదారులకు తెల్లరేషన్ కార్డులు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు నిజామాబాద్ కంచుకోటలా ఉందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తహర్ బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త నిహార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు,స్వామి గౌడ్, సబర్, నూర్, ప్రవీణ్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, ప్రకాష్ గౌడ్, తతిదరులు పాల్గొన్నారు.



బట్టలు ఇస్త్రీ చేస్తున్న షబ్బీర్అలీ

కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ

నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలోని చంద్రశేఖర్ కాలనీ డివిజన్ 41,42 లో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మంగళవారం ప్రచారం చేశారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని, కమిషన్లకు ఆశపడి నిజామాబాద్ అర్బన్ ప్రజలను మోసం చేసి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రజలు చెప్పారని షబ్బీర్ అలీ తెలిపారు. ఈసారి అలాంటి తప్పు చేయకుండా కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలు ఢంకా భజాయించి చెప్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తహర్ బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త నిహార్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్, జిల్లా అధ్యక్షులు వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటేయండి

- ఐటి హాబ్‌లో మన బిడ్డలకు ఉద్యోగాలు
- యువతకు ఉపాధి కల్పించడానికి నిరంతరం జాబ్ మేళా
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గణేష్‌గుప్తా

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రస్తుతం నిజామాబాద్‌లో అభివృద్ధి జరుగుతుంది మీ ముందే కనబడుతుందని, శాంతికి మారుపేరు నిజామాబాద్ నగరం అని, అంతర్జాతీయ కంపెనీల స్థాపనతో నిజామాబాద్‌తోపాటు ఇతర జిల్లాల వారికి సైతం ఉపాధి కల్పించడంతోపాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకోసం హైదరాబాద్ బెంగళూరు పూణే వెళ్లాల్సిన అవసరంలేదని మన నిజామాబాద్‌లో ఉన్న ఐటి హబ్ లోనే ఉద్యోగాలు చేసుకోవచ్చని, యువత కోసం ఉపాధి కల్పించడానికి నిరంతరం జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా తెలిపారు. ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 19, 20వ డివిజన్లలోని నీల కంఠనగర్, విద్యుత్ నగర్, హౌసింగ్ బోర్డుకాలనీ, కురుమ కాలనీ, బ్యాంక్ కాలనీ, క్రిస్టియన్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్ గుప్త మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరం శాంతియుతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, శాంతి భద్రతలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నిజామాబాద్ నగరాన్ని సేఫ్ సిటీ గా మార్చామని అన్నారు. నిజామాబాద్ నగరంలో అన్ని సదుపాయాలు ఉండటంవల్లే అంతర్జాతీయ కంపెనీలు నిజామాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి నిజామాబాద్ వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కావాలంటే హైదరాబాద్, బెంగళూర్, పూణే వెళ్ళవలసి వచ్చేదని అన్నారు. ఐటిహబ్ నిర్మాణంతో మన నిజామాబాద్ బిడ్డలు

ఇక్కడే ఉద్యోగం చేసుకుంటూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. నిజామాబాద్ నగరంలో మినీ ట్యాంక్ బండ్, ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద ఆర్‌యుబి నిర్మాణం చేసి ప్రజలకు ట్రాఫిక్ గోస నుండి విముక్తి కల్పించామని చెప్పారు. ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మాణం చేశామని అన్నారు. తనను ఆశీర్వదిస్తే ప్రతి ఇంటికి 24 గంటలు మంచి నీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్‌ని ఉచితంగా ఇస్తామని చెప్పారు. అన్నపూర్ణ పథకం కింద రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం ఇస్తామని, రూ.400 వంట గ్యాస్‌ని ఇస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగించుటకు మరోసారి కారుగుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు జగత్ రెడ్డి, జె.గంగామణి, కొండవత్రి రాజేందర్, ఇరుమల శంకర్, 20 డివిజన్ మాజీ కార్పొరేటర్ గోపరి సుగుణ లక్ష్మణ్, నాయిని సుజన్, యెండల ప్రసాద్,వేముల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బీగాల గణేష్‌గుప్త

ముఖ్యమంత్రి కేసీఆర్ సభ

ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ గుప్తా మంగళవారం పార్టీ కార్యకర్తలతో కలిసి నిజామాబాద్ నగరంలోని జిజి. కాలేజి గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పట్లను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి, సత్య ప్రకాష్, ముచ్కూర్ నవీన్, ఆర్ ఎల్ నర్సింహ,రాజేంద్ర ప్రసాద్,కరిపే రాజు తదితరులు పాల్గొన్నారు.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంగళవారం ఆరెపల్లి సర్పంచ్ మల్లేష్, నూడా చైర్మన్, ఒలింపిక్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ.. కేసీఆర్ పథకాలు, అభివృద్ధి పనులకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, మెంట్రాస్ పల్లి సొసైటీ అధ్యక్షులు, డిచ్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాసరెడ్డి, గ్రామానికి చెందిన జి. రాజు, కూన గంగారాం, గణేష్, రమేష్, బాబాయ్యా, సాయన్న, గంగరాజు, మహిళలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలపై బాల్కొండ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ 2500, రూ 500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద 2 లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి స్థలంలో పాటు ఐదు లక్షలు ఇస్తామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

- గులాబీ కండువా కప్పిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఘర్ వాపసిలో భాగంగా మోర్తాడ్ ఎంపిటిసి గరిసే శాస్త్రి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొద్ది రోజులక్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన ఘర్ వాపసి అయ్యారు. సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. మంగళవారం వేల్పూర్ లోని తన స్వగృహంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎంపిటిసి గరిసే శాస్త్రి కి టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బడాభీంగల్ నుండి ఛాలెంజ్ యూత్ సభ్యులు, రజక రాయల్స్ యూత్ సభ్యులు, కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూర్ గ్రామ నాయకపోడు సంఘానికి చెందిన 20 కుటుంబాలు, యువకులు, వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంనుండి సుంకెట చిన్న మల్లారెడ్డి ఆధ్వర్యంలో యువకులు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో పలువురు చేరిక

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్



మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/భీంగల్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం వేల్పూర్ మండలం జాన్కంపెట్, సాహెబ్ పేట్ గ్రామాలో ప్రచారం నిర్వహించారు. అనంతరం బీంగల్ మండలంలోని దేవక్కపెట్, రాహత్ నగర్, తాళ్ళపల్లి, కారేపల్లి గ్రామాల్లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి అండగా ఉండి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి అండగా ఉండి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బందు పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు రాకుండా మోసం చేసిందని, రైతు దగ్గర ధాన్యం కొనుగోలులోనూ రైతులను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రూ.15వేలకు పెంచుతామని తెలిపారు. రూ.5వందలకు గ్యాస్ సిలిండర్, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టుకోవడానికి రూ.5లక్షల సాయం అందిస్తామన్నారు.ఈసారి కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మర్చిపోకుండా ఆశీర్వదించండి

- మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-మెండోర

మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి మంగళవారం సావెల్ , వెల్గటూర్ , చాకిర్యాల్ గ్రామాలలో ప్రచారం నిర్వహిచారు. ఈ సందర్భంగా సావెల్ గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డిని మహిళలు , మంగళ హారతి లతో గ్రామంలోకి ఆహ్వానించారు. అంబేద్కర్ బస్టాండ్ నుండి గాంధీ బస్టాండ్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చేసిన అభివృద్ధి మర్చిపోకుండా కారు గుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించండి అని వేడుకున్నారు. సావెల్ గ్రామానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా చేసుకున్నామని అన్నారు. మళ్ళీ గెలిపిస్తే మిగిలిన అభివృద్ధి పూర్తి చేసి ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తా నని అన్నారు. సావెల్ ప్రజలు కోరిక మేరకు సావెల్ పుష్కర ఘాట్ వద్ద శివాలయం, వ్యవసాయ సొసైటీ కి నూతన భవనం కట్టిస్తానని తెలిపారు. ఇల్లు లేని వారికి సావెల్‌లో 142 గృహలక్ష్మి ఇళ్ళు మంజూరు చేయించానని అన్నారు. పింఛన్లు రాని వారికి పూర్తి స్థాయిలో పింఛన్లు మంజూరు చేస్తానని చెప్పారు. పింఛన్లు మూడు వెయిల రూపాయల నుండి ఐదు సంవత్సరాల లో ఐదు వేయిల రూపాయలకు పెంచుతామని అన్నారు.ఆసరా పెన్షన్‌ను 3 వేలు చేసి ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలు పెంచుతూ ఐదు ఏళ్ళలో 5 వేలు చేస్తామని, పెన్షన్ రాని మహిళలకు సౌభాగ్య లక్ష్మీ కింద 3 వేలు , 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ బీమా కింద 15 లక్షలు, రైతు బంధు ప్రతి సంవత్సరం పెంచుతూ 16 వేలు చేస్తామని ,కేసీఆర్ భీమా కింద భూమి లేని ప్రతి వ్యక్తికి 5 లక్షల భీమాను అందిస్తామని , రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తామని , రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు కావని, వారిని నమ్మవద్దని , కర్ణాటక రాష్ట్రంతో సహా గతంలో వారు చేసింది శూన్యమని అన్నారు. కర్ణాటకలో వారు చేసిన హామీలు ఒక్కటి కూడా అమలు కావడంలేదు అని అన్నారు. మళ్ళీ ఒక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శేఖర్ రెడ్డి , జడ్పీటిసి గంగాధర్ , సావెల్ ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్ , సెక్రెటరీ భుమన్న, నాయకులు, కార్యకర్తలు, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి



సభాస్థలిని పరిశీలిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన బాజిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 16న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఎఫ్ సి ఐ గోడౌన్ లవద్ద నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి ఎన్నికల బహిరంగ సభ స్థలాన్ని మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ ఇంచార్జీ వి గంగాధర్ గౌడ్, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఏర్పట్లు చకచకా పూర్తి చేయాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూసుకోవాలి నాయకులకు సూచించారు.అయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, సినియర్ నాయకులు శక్కరి కొండ కృష్ణ, మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులు ఉన్నారు.

రాబందు కాంగ్రెస్ కావాలా..?

రైతుబంధు కేసీఆర్ కావాలా..?

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- జక్రాన్‌పల్లి మండలంలో ప్రచారం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాబందు కాంగ్రెస్ కావాలన్నా.. రైతుబంధు కేసీఆర్ కావాల్నా..అని నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని చందమాయ బాగు పడకల్ మనోరబాద్ తోర్లికొండ సంతోష్ నగర్, కొలిప్యాక్, చింతలూరు, కలిగోట , జక్రాన్ పల్లి, వివేక్ నగర్ తండా, పలు గ్రామాల్లో రూరల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్‌తో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. బాజిరెడ్డికి అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తమ స్వార్ధ ప్రయోజనం కోసం పాకులాడారని విమర్శించారు. సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంటు సరఫరా చేస్తే రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటలు కరెంటు సరిపోతుందని అనడం హాస్యస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మహిళలు మంగళ హారతులు, బోనాలతో స్వాగతం పలికారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధితోపాటు రేషన్ కార్డు పై సన్నబియ్యాన్ని తీసుకోచ్చని అన్నారు. భూములేని వారందరికీ ఐదు లక్షల కేసీఆర్ బీమా అందిస్తామని, ఎటువంటి సంక్షేమ పథకం అందని మహిళలకు రూ.3వేల సౌభాగ్య లక్ష్మీ అందిస్తామని తెలిపారు. పింఛన్ 5016, రైతుబంధు 16వేలకు దశలవారీగా పెంచడం జరుగుతుందని చెప్పారు. 400కే వంట గ్యాస్ సిలిండర్, దివ్యాంగులకు పింఛన్ 6016లకు పెంచుతామని, అగ్రవర్ణాలకు రెసిడెన్షియల్ పాఠశాల అండ్ కళాశాల మైనారిటీలకు మరింత అభివృద్ధి చేస్తామని బాజిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ బిజెపి పార్టీ చెప్పేవన్నీ మాయమాటలేనని దానికి నిదర్శనం కర్ణాటకలో మోసపోయిన ప్రజలేనని అన్నారు, చంద్రబాబు ఏజెంట్ రేవంత్ రెడ్డి అని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే ఏడు గంటల కరెంటును 10 గంటలకు హామీ ఇచ్చి ఐదు గంటలు కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలకు వచ్చి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తారని ప్రజలు మోసపోవద్దని అన్నారు. పడకల్ గ్రామంలో 80శాతం ఓటింగ్ వస్తే ఎన్‌హెచ్ 44 నుండి పడకల్ గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్ పెట్టిస్తానని హామీ నిచ్చారు. తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు.. ఇప్పుడు పట్టించుకుం టారా..అని ప్రశ్నించారు. బీడీ కార్మికులందరికీ పింఛన్ల ఎన్నికల తర్వాత కటాఫ్ డేట్‌ని పొడిగించి బీడీ అందరికీ పింఛన్లు అందేలా కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ బిజెపి అబద్ధాల మాటలకు మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ గారు, ఎంపీపీ కుంచాల విమల రాజు, జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముసుకు తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు నట్ట భోజన్న, మండల రైతు సమన్వయ అధ్యక్షులు డికొండ శ్రీనివాస్, మండల కో ఆప్షన్స్ సభ్యులు బుల్లెట్ అక్బర్ ఖాన్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, సర్పంచులు, సొసైటీ చైర్మన్‌లో ఆర్మూర్ గంగారెడ్డి, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్సే

- ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి పి. వినయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. వచ్చే ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోర్గం(కే), దాస్ నగర్, గాంధీ నగర్, దుర్గనగర్, సింగంపల్లి, వేణు కిషన్ నగర్ తండా, గాలిబ్ నగర్, మాదాపూర్, మాక్లూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా పాలిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను కబ్జా చేస్తూ పబ్బం నడుపుతుందని ,నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వకుండా యువతను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ చోటామోటా నాయకులు భూములు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంరాగానే ఆరు వాగ్దానలను నెరవేస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డుపై వైద్యం ఉచితంగా రూ. 10 లక్షల వరకు, మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో తిరగవచ్చని, పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. గృహ జ్యోతి వల్ల ప్రతి కుటుంబానికి రెండు యూనిట్లు ఉచిత విద్యుత్ కల్పిస్తామని, యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాపిస్తామని, చేయూత ద్వారా నెలవారి పింఛన్లు నాలుగు వేలకు వృద్ధులకు అందరికీ ఇస్తామని, రూ. 10 లక్షల రాజు ఆరోగ్యశ్రీ బీమా ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాక్లూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతకుంట రవి ప్రకాష్, బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ సంఘటన గంగాధర్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ దయాకర్ రావు, సీనియర్ కాంగ్రెస్ డిసిసి డేగ పోశెట్టి, గుత్ప సర్పంచ్ గంట చిన్నయ్య, మాజీ సర్పంచ్ సుభాష్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్, శ్రీకాంత్, నవీన్, గౌడ్ అజయ్, మౌలానా కార్యకర్తలకు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఘనంగా సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో మంగళవా రం సహకార వారోత్సవాలను విండో కార్యదర్శి జె.బాబురావు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. సింగిల్ విండో సిబ్బంది షాదుల్, విట్టల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఎగురవేసిన నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండల కేంద్రంలో మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు కుంచాల శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ.. ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్‌పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలం లోని భవానిపేట గ్రామానికి చెందిన పలువురు నాయకు లు మంగళవారం మాచా రెడ్డి జెడ్పీటీసి మినుకూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్పీటీసి మినుకూరి రామ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దోమకొండ రాజనర్సు నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-మద్నూర్

ఉరేసుకొని యువకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన డోంగ్లి మండలంలోని మదన్‌హిప్పర్గ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బస్వంత్ పటేల్(30) అనే యువకుడు కిడ్నీలో రాళ్లు, అలాగే ఇతర అనారోగ్య కారణాలతో బాధపడుతున్నాడు. కాగా మనస్థాపం చెందిన ఆయన ఈనెల 13న ఉదయం 10 గంటలకు పొలానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూసేసరికి పొలంలో గల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మద్నూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతిచెందిన బస్వంత్

కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు

• మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని కుర్నాపల్లి, తానాకలాన్ గ్రామాలలో గడపగడపకూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానమేరకు 6 సంక్షేమ పథకాలను తమ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల కాలంలో సామాన్య బడుగు బలహీన వర్గాలపై భారంమోపి కుటుంబ పాలన కొనసాగించుకుని మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం కేసీఆర్ పాలన పనితీరుపై అసంతృప్తిగా ఉన్నట్లు ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేంద్రంలో, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేదవాని ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటామని సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ బిళ్ళ రామ్మోహన్, యువజన విభాగం ఎడపల్లి మండల అధ్యక్షులు రంజిత్‌గౌడ్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెనిఫెస్టో పత్రాన్ని చూపెడుతున్న సుదర్శన్‌రెడ్డి

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నవతెలంగాణ-నసరుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బాన్సువాడ నియోజకవర్గ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నసురుల్లాబాద్, మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, ఎంపీపీ పాల్త్య విఠల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలను ఇలాంటి పథకాలు లేవని అన్నారు. బుధవారం సోమేశ్వరలో జరిగే యువఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువకులను కోరారు. అలాగే గ్రామ నాయకులు, కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సీనియర్, జూనియర్ అనే భేదభావం లేకుండా అందరినీ కలుపుకొని ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. గ్రామంలోని బూత్ లెవెల్ నాయకులు ప్రతి ఓటర్ను పోలింగ్ బూత్ వరకు తీసుకువచ్చి ఓటు వేయించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, జిల్లా కోఆప్షన్ నెంబర్ మాజీద్, మాజీ ఎంపిటిసి ఫోరం కన్వీనర్ కంది మల్లేష్, వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి నాయకులు యేడే మోహన్, ప్రతాప్‌సింగ్, సాయిలు, యాదవ్, ఖలీల్, నర్సింలుగౌడ్, మైసగౌడ్, భూమయ్య హర్షద్, ఫయాజ్ సాయాగౌడ్, బాలమల్లు గౌడ్, భానుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలి

• బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి

నవతెలంగాణ-రెంజల్

బోధన్ పట్టణ సమీపంలో బుధవారం నిర్వహించనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి అత్యధిక సంఖ్యలో రావాలని మండలంలో సుమారు 8 వేల మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఫిక్, ఎండి మౌలానా, కందకుర్తి సర్పంచ్ మీర్జా కలీం బేగ్, ఆసాని అనిల్, తెలంగాణ శంకర్, ఆర్మూర్ లడ్డు, లింగారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు టి.అంజయ్య, అవేజ్, లక్ష్మణ్, తిరుపతి, రాము, షబ్బీర్, సాయగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దూషిస్తే సహించేది లేదు..

బీఆర్ఎస్ పార్టీ నాయకులు షబ్బీర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు మనోహర్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించడం శోచనీయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూమారెడ్డి పేర్కొన్నారు. నాయకులు పార్టీలకు సంబంధించిన గ్రామాల అభివృద్ధి, సంక్షేమ ఫలాల గురించి మాట్లాడుకోవాలి తప్ప వ్యక్తిగత దూషణలకు తావివ్వకూడదని సూచించారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు

మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్ అన్నారు. మంగళవారం బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్ దామరంచ సొసైటీ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ముఖ్య నాయకులను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఓటేయాలంటూ వారు కోరారు. పేద ప్రజల కొరకు ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేదప్రజల కొరకు దళితులకు, గిరిజనులకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చిన పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్, సాహెబ్‌రావు, ఇక్బాల్, భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఆదర్శ పాఠశాలలో ఫుడ్ మేళా



ఫుడ్ మేళాను న్విహిస్తున్న ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులతో ఫుడ్‌మేళాను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బలరాం, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ నాగరాజ్ స్పష్టం చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు విద్యారకాల వంటకాలను తయారు చేసుకొని ప్రదర్శించారు. మరికొందరు క్రీడా మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయేషా ఫాతిమా, చెన్నప్ప, సుష్మ, అరుణ జ్యోతి, సంతోష్ కుమార్, సురేష్, ఇర్ఫానాజా, జైనోబిన్, ప్రవీణ్ కుమార్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఐక్యత చూపిస్తాం



మాట్లాడుతున్న నాగరాజు

నవతెలంగాణ-మాచారెడ్డి

ముదిరాజ్‌ల ఐక్యత చూపిస్తామని కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి నీలా నాగరాజు అన్నారు. పాల్వంచ మండలంలోని సింగరాయపల్లి గ్రామంలో మంగళవారం ముదిరాజ్‌కుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ముదిరాజులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. 60లక్షల జనాభా ఉన్న తమకు సంఖ్యాపరంగా టిక్కెట్లు కేటాయించకుండా తీవ్ర అవమానం చేసిన పార్టీలకు గుణపాఠం చెబుతామన్నారు. మా ఓటు మాకే అనే నినాదంతో ముదిరాజ్‌ల ఓట్లతో పాటు అన్ని బీసీ కులసంఘాలు ఎస్సీ, ఎస్టీ సంఘాల మద్దతుతో బహుజన రాజ్యమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, విజయ్, రాజలింగం, అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి..
ప్రజల బతుకులు మారాలి


మాట్లాడుతున్న భూపతిరెడ్డి

- ఆరు గ్యారంటీలు ఇవ్వడం పక్క
- భారీ మెజార్టీతో భూపతి రెడ్డిని గెలిపించాలి
- తెలంగాణ ఉద్యమకారుడు కోదండరాం పిలుపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటిలో విఫలమైందని, రాష్ట్రంలో నిరుద్యోగులకు ఎలాంటి లాభం చేకూర్చకుండా కల్వకుంట్ల కుటుంబం లబ్ధి పొందిందని, ఈ ఎన్నికల్లో సైతం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నాలు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డుల పథకాన్ని ఇవ్వడం పక్క అని తెలంగాణ ఉద్యమ కారులు కోదండరాం అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ లోలం ఎల్లారెడ్డిపల్లి, అమ్మన్‌పల్లి, గుట్ట కిందతండా, డొన్కల్, గౌరారం, లింగాపూర్, వెంగల్‌పాడ్, కొత్త కోరుట్ల తండా, తిర్మన్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డొంకల్, గౌరారం కార్నర్ సమావేశాల్లో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పక్షాన కోదండరాం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని, అర్హులైన వారికి ఇవ్వకుండా పేదలకు, నిరుపేద దళితులకు, నిరుద్యోగులకు, రైతులకు, యువకులకు మోసం చేశారని విమర్శించారు. 2001నుండి డాక్టర్ భూపతి రెడ్డి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై గ్రామాల్లో తిరుగుతూ రాష్ట్ర ఆవశ్యకతపై ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు చైతన్యం చేసినట్లు పేర్కొన్నారు. భూపతి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆరు గ్యారెంటీలను విన్నవిస్తూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, ప్రజల బతుకులు మారాలని పిలుపునిచ్చారు. 2018 ఎన్నికల్లోనూ ప్రజలు, కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి గ్రామానికి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారని, వాటి పనులు ఎక్కడ జరగలేదని అన్నారు. మరోసారి కుల సంఘాల పేరున ప్రొసీడింగ్ పత్రాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఎవరిని మోసం చేయడానికి ఈ పత్రాలు అందజేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్ప రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్కే దక్కుతుందని వివరించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని, రైతులకు సైతం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయకుండా ఎనిమిది గంటలే ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముందస్తుగా ప్రకటించిన విధంగానే ఆరు గ్యారంటీలను ఆరు నూరైనా అమలు చేసి తీరుతామన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నామే వాస్తేగా సగం మందికి వచ్చిందని, దీనిపై నోరు మెదపడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపెడతామన్నారు. ప్రజలు తమంతట తామే వేలాదిగా వచ్చి కాంగ్రెస్ లో చేరుతున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములపైనే మొట్టమొదటి సంతకం చేయడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్ 4వేల పెన్షన్ అందజేస్తామని, వీటిలో ఎలాంటి అనుమానం అవసరం లేదని అన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం, వరి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ లో ప్రకటించిన వాటన్నింటినీ అమలు చేసి తీరుతా మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ రైతులు, ప్రజలు దగా పడ్డారని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి పూర్వ వైభవం తెస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు పూర్తి సబ్సిడీతో సహాయం, రెండు లక్షల ఉద్యోగాలు అందజేస్తామని, ఆరోగ్య శ్రీ పథకంలో 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేస్తామన్నారు. నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు గ్రామాల్లో బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేశ్ రెడ్డి, దర్పల్లి మాజీ ఎంపీపీ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి,డిసిసి డెలిగేట్ వెంకటరెడ్డి, సూదకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, డీసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, కర్ప మోహన్, నాయకులు, ఎల్‌ఐసి గంగాధర్, ఎన్ఎస్‌యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్, నారాయణ, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎంపీటీసీ చింతల కిషన్, బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్,బోర్ వెల్ రాజేందర్ రెడ్డి, అహ్మద్ హుస్సేన్‌తోపాటు యువకులు, వివిధ సంఘాలుయిబ బిజెపి , బిఆర్ఎస్ పార్టీలకు చెందిన దాదాపు 200 మంది చేరారు.

సహకార జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ముప్కాల్

ప్రాథమిక సహకార సంఘం వారోత్సవాల్లో' భాగంగా మంగళవారం రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సహకార జెండాను రైతుల మధ్య స్థానిక సొసైటీ సెక్రటరీ కె.గంగాధర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 'సహకార వారోత్సవాల్లో భాగంగా సహకార జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు ఆకుల రమేష్, క్యాతం గంగారెడ్డి, బుయ్య పూలమ్మ, రాజన్న, క్లస్టర్ రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


జెండాకు వందనం చేస్తున్న సొసైటీ సభ్యులు, రైతులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థినులు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ప్రత్యేక అధికారిని జి భవాని తెలిపారు. సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు ఈనెల 15వ నుండి 17 వరకు మెదక్ జిల్లా తూప్రాన్‌లో నిర్వహించే పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పాఠశాల పి ఈ టి స్రవంతి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయిని బృందం అభినందించారు.


ఎంపికైన విద్యార్థులు

శ్రీ విద్య సాయి పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫిరెన్స్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని శ్రీ విద్య సాయి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫిరెన్స్ (ఎస్ఎల్‌సి) నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల యొక్క ప్రగతి గురించి తెలుసుకుని, తమ యొక్క సూచనలు సలహాలు అందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, డైరెక్టర్ ఏనుగు ప్రమీల, ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈసారి ఎన్నికల్లో పోటీ చేయకపోవడం బాధాకరం : టిడిపి


మాట్లాడుతున్న దేగం యాదాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పార్టీ పరిస్థితుల దృష్ట్యా ఈసారి ఎన్నికల్లో పోటీ చేయకపోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదాగౌడ్ అన్నారు. భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా టిడిపి కార్యాలయంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 17 న పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో ముఖ్య నాయకులకు మీటింగ్ ఉందని అన్నారు. తదుపరి కార్యాచరణ ప్రకటిస్తారని అన్నారు. కార్యక్రమంలో వినోద్ కుమార్, రెంజర్ల సురేష్, కొయేడి నర్సింలు, కల్లెడ గంగాధర్, బొబ్బ నరసింహ రావు, జక్కుల రాజేశ్వర్, అంబిక సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, లక్ష్మీ యాదవ్, నర్సయ్య అశోక్ అర్సపల్లి, హరీష్, సల్ల సత్య నారాయణ, శ్రావణ్, రాజేశ్వర్, గణేష్, షబ్బీర్, సర్ఫరాజ్, తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు ప్రభుత్వ పరం చేయలే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వంద రోజుల్లో ప్రభుత్వపరం చేస్తానన్న బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, ఎందుకు ప్రభుత్వ పరం చేయలేదో నేడు బోధన్ ప్రజలకు కేసీఆర్ తెలియజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలిచి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే బోధన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వ పరం చేస్తానని హామీ ఇచ్చి, 10 సంవత్సరాలు గడుస్తున్నా కేసీఆర్ హామీని మర్చిపోయారని తెలిపారు. బుధవారం ఎన్నికల ప్రచారం కోసం బోధన్ రానున్నారని, గడచిన పది సంవత్సరాల్లో బోధన్ ప్రాంత వెనుకబాటుకు కేసీఆర్ సారే కారణమని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఇంటింటికి ఉద్యోగం, భూ పంపిణీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత, బిసి, మైనార్టీ బంధులు నామమాత్రంగానే ఇచ్చి ప్రపంచమంతా ప్రచారం చేశారని విమర్శించారు. తెలంగాణ సంపాద నంతా, ఇతర రాష్ట్రాల్లో బీఆర్ఎస్ ప్రచారం కోసం ఖర్చుపెట్టి, మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ మాటలు తెలంగాణ సంబంధవర్గాల ప్రజలు నమ్మరని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి తథ్యం అని అన్నారు.

మంచిప్పలో ప్రచారం

నవతెలంగాణ-మోపాల్

మంచిప్ప గ్రామంలో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా సర్పంచ్ సిద్ధార్థ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మంచిప్పకు వచ్చి ప్రాజెక్టును ఆపుతామని చెప్పి ప్రజలను చుట్టుపక్కల తండాలవారిని మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. కామారెడ్డికి వెళ్లి వాళ్లకు మంచిప్ప ప్రాజెక్టు (ప్యాకేజీ 20,21, 22) ద్వారా మూడు లక్షలు ఎకరాలకు నీళ్లు అందిస్తానని చెప్పుతున్నాడని తెలిపారు. అందుకని కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంచిప్ప, చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా ఇక్కడ ప్రజలందరికీ మేలు జరగాలన్న బాజిరెడ్డి గోవన్నను గెలిపించుకోవాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

జీపీ కార్మికులకు, కార్యవర్గ సభ్యులకు నూతన దుస్తులు పంపిణీ



కార్మికులకు, కార్యవర్గ సభ్యులకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని నాగల్‌గావ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కపిల్ పటేల్ తన సొంత ఖర్చులతో సఫాయి కార్మికులకు, జీపీ కార్యవర్గ సభ్యులకు నూతన దుస్తులను మంగళవారం పంపిణీ చేసినట్టు జీపీ కార్యదర్శి హరీష్ తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగను పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేసి సన్మానించామని తెలిపారు. ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, జీపీ కార్యదర్శి, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలతో ఎన్నో సేవలు

- పలుచోట్ల ఘనంగా సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-బోధన్/సదాశివనగర్

సహకార సంఘాలతో ఎన్నో సేవలు అందుతున్నా యని సొసైటి సీఈవో బస్వంత్ రావు అన్నారు. మంగళ వారం సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం ఆవరణలో సహకార సంఘం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన సొసైటీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాలలో ఉన్న సహకార సంఘాల ద్వారా రైతులకు ఎన్నో రకాల సేవలను అందిస్తుం దని వాటిని రైతులు సద్వినియో గం చేసుకోవాలని సూచిం చారు. సహ కార సంఘాల ద్వారా ధాన్యం, సోయా, సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయడమే కాకుండా రైతులకు ఎరువులను, విత్తనాలను సకాలం లో అందిస్తున్నామని తెలిపారు. రైతులు సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తు_న్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్ర మంలో సహకార సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని సహకార సంఘాలలో సహకార వారోత్స వాల సందర్భంగా సహకార సంఘం జెండాను సి.ఈ.ఓలు ఆవిష్కరించారు. మండలంలోని పద్మాజీవాడి, అడ్లూర్ ఎల్లారెడ్డి, ఉత్నూర్, సదాశివనగర్ సహకార సంఘాలలో సహకార విధిగ వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో సి.ఈ.ఓలు బైరయ్య, దేవేందర్, విగ్నేష్‌గౌడ్, నయీమొద్దీన్, సిబ్బంది, బాల్‌రాజు, సంతోష్, బల్వంత్ రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాలూరాలో..



ఎల్లారెడ్డిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్

నవతెలంగాణ-గాంధారి/లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని గుడిమెట్, కరక్‌వాడి, బూర్గుల్, బొప్పాజివాడి, తిప్పారం, గొల్లాడితండా, సోమారం, కొత్త బాది, దుర్గం, దుబ్బ తండా, చద్మల్, చద్మల్ తండా, జెమినితండాలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేపట్టి ఆరు గ్యారెంటీ హామీలను వివరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 90శాతం రైతులు ఉన్నారని వారి పంటలకు గిట్టుబాటు ధరలు ఇప్పిస్తానని అన్నారు. వ్యవసాయ ఆహార ఆధారిత ప్రాసెసింగ్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసి రైతులకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీనిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి వారి భవితకు భరోసా ఇస్తానన్నారు. ప్రతి మండలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఎమ్మెల్యే హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. స్కూల్ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తూ ఉపాధ్యాయులను భర్తీ చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక..

లింగంపేట్: మండలంలోని నల్లమడుగు చిన్న తండాకు చెందిన గిరిజన నాయకులు మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, పార్టీ మండల నాయకులు నారాగౌడ్, ఫతియోద్దీన్, రాజు, రఫీక్, ప్రసాద్, షాదుల్లా పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని భవానిపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవానిపేట్‌లో 12 రోజులపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భవానీపేట్ విద్యార్థులు దీపిక, రమ్యశ్రీ, సందీప్ ఈ నెల 15వ తేదీ నుంచి తూప్రాన్‌లో జరగబోయే 33వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నీల రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తెచ్చి జాతీయస్థాయికి కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అతిథి అధ్యాపకుల కోసం నేడు ఇంటర్వ్యూ

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్) తెలుగు, ఆంగ్లం, కంప్యూటర్ సైన్స్ అతిథి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం 15/11/2023 ఎస్.ఆర్.ఎన్.కె కాలేజ్ బాన్సువాడలో ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సరైన సమయానికి చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

చేతి గుర్తుకు ఓటేయండి

- జుక్కల్ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-నిజాసాగర్

చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని జుక్కల్ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ కాంతారావు అన్నారు. మంగళవారం సింగీతం, తెల్గాపూర్, దూప్‌సింగ్ తండా, గిర్ని తండా, గాలీపూర్, మగ్దుంపూర్, కొమ్మలంచ, తంకిపల్లి, బుర్గుల, గున్కుల్, నర్స పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ తక్షణమే కల్పిస్తుందని, మహిళలకు 2500 అందిస్తామని,500 రూపాయలకే సిలిండర్ అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో నిజాంసాగర్ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఆకాష్, బింగి శేఖర్, పెద్ద హనుమాన్లు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి ఓటేయకండి

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-జుక్కల్

మాయమాటలు నమ్మి ప్రజలు ఓటేస్తే మోసపోతారని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దగుల్లా, గుల్లా తండా, బస్వాపూర్, ఖండేబల్లూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త మేనిఫెస్టో ప్రకటించిందని తెలిపారు. పెద్దగుల్లాలో మాట్లాడుతూ.. దత్తాత్రేయునిగా సాక్షిగా గ్రామాన్ని పూర్తిస్థాయిలో గెలిచిన తరువాత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గుల్లా తాండాలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నారని ఆయన్ను గెలిపించాలని కోరారు. బస్వాపూర్‌లో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రితో మాట్లాడి నియోజకవర్గంలో 12వేల మందికి ఒకేసారి దళితబంధు ఇచ్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఖండేబల్లూర్‌లో మాట్లాడుతూ.. గ్రామంలోని ఇండ్లు లేని వారికి తప్పక డబుల్ బెడ్ రూంలు ఇస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాధారావ్ దేశాయి, మాజీ అధ్యక్షుడు బొల్లి గంగాధర్, సీనియర్ నాయకులు నీలుపటేల్, సాయాగౌడ్, గుల్లాతాండా జాదవ్ రాజు, సుదు, కిషన్, రంజిత్ సొకార్, శివరాజ్ దేశాయి, కపిల్ పటేల్, సదుపటేల్, శివాజీపటేల్, సర్పంచులు గుల్లా తాండా అనుషాబాయి, పెద్దగుల్లా ఉపసర్పంచ్ గణేష్, బస్వాపూర్ రవిపటేల్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామపార్టీ అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై విజయ్ కొండ

నవతెలంగాణ-పిట్లం

సైబర్ నేరాలపై అప్రమ త్తంగా ఉండాలని స్థానిక ఎస్సై విజయ్ కొండ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో పలు చోట్ల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ఫోన్ నెంబర్‌లకు తప్పుడు సమాచారం పంపి ఓటిపి పేరుతో బ్యాంకు డిపాజిట్లను కొల్లగొడుతున్నారని ఆయన అన్నారు. పరిచయం లేని వ్యక్తులకు ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా, ఇవ్వవద్దని అన్నారు. వారు పంపే మెసేజ్‌లకు స్పందించి ఓటీపీ నెంబర్లను చెప్పవద్దని సూచించారు. ఫోర్ వీలర్, ద్విచక్ర వాహనదారులు సమయంలో వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వెంటబెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకుని ప్రయాణించాలని అన్నారు. మహిళలు, బాలికలపై అకృత్యాలు జరిగితే షీటీంకు సమాచారమిచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై విజయ్ కొండ

ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-పిట్లం

ఎన్నికల పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి బాలాజీ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో ఓటర్లకు కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, వికలాంగుల నిమిత్తం వీల్‌చైర్, ర్యాంపుల ఏర్పాట్లపై పంచాయతీ అధికారులు శ్రద్ధ వహించి పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నాటికి ఏ ఒక్క పోలింగ్ బూతులలో సౌకర్యాలు అసంపూర్తిగా ఉండవద్దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిఓ బ్రహ్మం, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

● ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ - మాక్లూర్

మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని సత్తాపూర్ తాండ, మదన్ పల్లి, మదన్ పల్లి క్యాంపు, ముత్యం పల్లి, అమ్రాద్, అమ్రాద్ తండా గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, 70 సంవత్సరాలు చేయని అభివృద్ధి తొమ్మిది సంవత్సరాల్లో చేసి చూపించామని తెలిపారు. మరింత అభివృద్ధి చేసుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మాస్తా ప్రభాకర్, స్థానిక సర్పంచులు శంకర్ గౌడ్, శ్రీ సుధ రాజేశ్వర్, లింగం, కిషన్ నాయక్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, రజినిష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-మోపాల్/బాల్కొండ

బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం మంచిప్ప ప్రైమరీ స్కూల్‌లో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాటలు పాడుతూ డాన్స్‌తో స్థానికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్షన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్,పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ పాఠశాలలో పిల్లలకు బుక్స్, పెన్నులు లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సిహెచ్. కిషన్, ట్రెజరర్ పి. దయాకర్ సభ్యులు బి.దేవిదాస్, కళ్యాణ్ రాజేందర్, ద్యావతి రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పిపిఆర్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం వందశాతం పూర్తి

నవతెలంగాణ-బాల్కొండ

నాగపూర్ గ్రామంలో మంగళవారం గొర్రెలు మేకలలో వంద శాతం ఉచిత పిపిఆర్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందనీ మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జగన్నాథ చారీ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గొర్రెలు, మేకల పెంపకదరులకు జీవాల రోగాలు వాటి నివారణ పట్ల సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ గౌతమ్ రాజు, గోపాలమిత్ర ప్రణీత్, మల్లయ్య, షకీల్, జీవాల పెంపకదారులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి భారత దేశ నిర్మాణ పౌరులు

● మండల విద్యాధికారి ఆంధ్రయ్య

● పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నేటి బాలలే రేపటి భారత దేశ నిర్మాణ పౌరులని మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. భారత తొలి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని చౌట్ పల్లి, కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. చౌట్ పల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో మండల విద్యాధికారి ఆంధ్రయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలంటే ఎంతో ఆసక్తి, ప్రేమను చూపించే నెహ్రూను, చాచా నెహ్రూఅని పిలుస్తారని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య వారి సంక్షేమం కొరకు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేటి బాలలే రేపటి భారత దేశ నిర్మాణ పౌరులని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపన్యాస, డ్రాయింగ్, పాటల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కమ్మర్ పల్లిలో ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, చౌట్ పల్లిలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

వంగరి త్రివేణికి నిజాం వెంకటేశం స్మారక సాహిత్య పురస్కారం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పుస్తక ప్రేమికులు, సాహితీ వేత్త, అనువాదకులు, మానవతా మూర్తి, సామాజిక స్ఫూర్తి - దృక్పథం కలిగిన నిజాం వెంకటేశం పేరు మీద ప్రకటించిన మొట్టమొదటి "స్మారక సాహిత్య పురస్కారం" ను, రూ. 5వేల నగదును హైదరాబాద్ లోని పద్మారావు నగర్ లో గల బెల్వెడేరా హాల్‌లో మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ లోని మానవీయ కళల విభాగం పీఠాధిపతి, తెలుగు అధ్యయనశాఖ పాఠ్యప్రణాళిక సంఘ చైర్ పర్సన్ ప్రొఫెసర్ వంగరి త్రివేణికి ప్రదానం చేశారు. ఉత్తమ సాహితీ విమర్శను, వర్తమాన సాహితీకారులను, సామాజిక స్పృహ గల పుస్తకాలను ప్రోత్సహించడానికి గాను నిజాం వెంకటేశం పేరు మీద స్మారక సాహిత్య పురస్కారాలను ప్రదానం చేయాలని కమిటీ నిర్ణయించింది. నిజాం వెంకటేశం జయంతి రోజున మొదటిసారిగా ఐదుగురు సాహితీకారులకు ఈ పురస్కారాలను అందజేశారు. ఈ మేరకు ఈ అవార్డు త్రివేణి రాసిన "భరిణ" (స్త్రీల సాహిత్య వ్యాససంపుటి) అనే పుస్తకానికి లభించింది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక సాహితీవేత్త, తొలి బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు, ఎ. గంగారెడ్డి, ఆడెపు లక్ష్మీపతి, కోడె పవన్ కుమార్, విజయమూరి సూర్య ప్రకాష్, సి హెచ్ వి ప్రభాకర రావు, వాడ్రేవు చినవీరభద్రం, పత్తిపాక మోహన్, చంద్రమోహన్ తదితరులు త్రివేణికి అభినందనలు తెలిపారు. ఈ స్మారక పురస్కారం తన రచనా వ్యాసంగం పట్ల సామాజిక సాంస్కృతిక పరమైన నిబద్ధతను, బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్/ముప్కాల్

బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజామాబాద్‌లోని పులాంగ్ లోగల గవర్నమెంట్ (రెడ్ క్రాస్ దత్తత) పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్రాస్ చైర్మన్ బుస్స అంజనేయులు మాట్లాడుతూ.. దేశ భవితవ్యం బాలల మీద ఆధారపడి ఉందన్నారు. వీరు సరైన మార్గంలో పయనిస్తే ప్రపంచంలోనే అత్యున్నత స్థానం లభిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్ , రెడ్ క్రాస్ కోశాధికారి కరిపె రవీందర్, అసిస్టెంట్ సెక్రటరీ పోచయ్య, పిఆర్ఓ బి.రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్, రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు వెంచిర్యాల, నల్లూర్, నాగంపేట్, వేంపల్లి, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలల్లో 'బాలల దినోత్సవాల' ను నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తొర్లికొండ ఉన్నతపాఠశా లలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని జరుపు కోవడం జరిగిందని ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాసులు, దీనిలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల మాదిరి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్ద డంలో ఉపాధ్యా యుల పాత్ర చాల ఉన్నతమై నది అని తెలిపారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

తొర్లికొండ విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా మల్లన్న గుట్ట ప్రాంతంలో క్షేత్ర పర్యటన చేశారని ప్రధానోపాధ్యా యులు జంగం అశోక్ తెలిపారు. గుట్ట,చెట్లు పర్యావరణానికి దోహదపడతాయని విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు,ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వీల్ చైర్ పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైల్వే స్టేషన్ ముందు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న రాధా అనే నిరుపేద మహిళకు ఎస్.వై. ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... జాగో తెలంగాణ బస్సుయాత్రలో భాగంగా ఈ నెల 5న నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన జాగో తెలంగాణ కన్వీనర్, రిటైర్డ్ ఐఎఎస్ ఆకునూరి మురళి రైల్వే స్టేషన్ ముందు రాధా అనే నిరుపేద మహిళ నడవలేని పరిస్థితిని చూసి వీల్ చైర్ అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్.వై ఫౌండేషన్ వారితో మాట్లాడి, వారిద్వారా బుధవారం వీల్ చైర్ ను అందజేశారు. ఇందుకు సహకరించిన కృష్ణమూర్తి, దీపక్ లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నర్సింలు, రవి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పివైఎల్ నాయకులు అభి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మిసిమి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చిన్న తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా పోతు మణివర్ధన్, పీఈటీగా నందకిశోర్, ఉపాధ్యాయులుగా పావని, మణి వర్ధన్, అనుష్క, తంగి శ్రీఅనన్య, భవిత, సానియా, రుషిక, మూర్తుజ, రష్మిక, అక్షయ, అల్ఫియా, ప్రగ్య వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బాలే రవీందర్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడో స్థానంలో జిల్లా బాలికల జట్టు..



వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మహిళల జట్టు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్కూల్ గేమ్స్ అండర్ 19 వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో మూడో స్థానంలో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు నిలిచింది.మంగళవారం డిఐఈఓ రఘు రాజు, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నవీపేటలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాల్గొని విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాగలత , ఎస్జీఎఫ్ అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం గంగాధర్ , జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ బి మల్లేష్ గౌడ్ , జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, రీజనల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పి నీరజా రెడ్డి, ఉదయ శీల, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

ప్రొఫెసర్ కోదండరామ్‌కు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రొఫెసర్ కోదండరామ్‌ను నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ నాయకులు సన్మానించినట్లు కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వినోద్ తెలిపారు. ఇందల్వాయి మండల్ డొంకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరావ్ ని నిజామాబాద్ రూరల్ యువజన విభాగం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ భూపతి రెడ్డి, ఎంపీపీ ఇమ్మడి గోపి, రూరల్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ ఉమ్మాజీ నరేష్, జక్రాన్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొప్పరి వినోద్ యూత్ నాయకులు ప్రవీణ్, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.